



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 12 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 2

# సైబర్ మోసం పై అవగాహన

- ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ ప్రచారం,
- ఎస్బిఐ ఖమ్మం ప్రాంతీయ వ్యాపార కార్యాలయం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** గురువారం ఖమ్మంలోని ఆర్ బి ఓ కార్యాలయంలో సైబర్ మోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎస్బిఐ ఆఫీవర్స్,సిబ్బంది ,అసోసియేషన్,యూనియన్ నాయకులు, పోలీసు అధికారులు, కస్టమర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, కార్యక్రమం ను ఎస్బిఐ ఖమ్మం ఆర్ ఎం రాజశేఖర్ సర్, ఖమ్మం సైబర్ సెక్యూరిటీ వింగ్ ఎస్ ఐ రంజిత్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో, ఇద్దరు ప్రముఖులు డిజిటల్ అరెస్ట్ స్కామ్ లు,ప్రమాదాలు,నేరస్థుల ప్రమేయం లేదా కుటుంబ సభ్యుల ఆసుపత్రిలో చేరడం వంటి తప్పుడు వాదనలతో బాధితులను బెదిరించే మోసపూరిత ఫోన్ కాల్స్ వంటి అంశాలపై వెలుగు చూశారు.సిబ్బందికి అవగాహన కల్పించడానికి మరియు ప్రజలను ప్రేరేపించడానికి ఆర్ ఎం రాజశేఖర్,ఎస్ ఐ రంజిత్ ఎస్బిఐ సీజీమ్ లేఖలను సిబ్బంది సభ్యులకు అందజేశారు.గురువారం సాయంత్రం వి డి ఓ ఎస్ కాలనీ ఖమ్మంలోని ఇంటిగ్రేటెడ్ వెజిటబుల్ మార్కెట్ లో నిర్వహించిన మోసాల అవగాహన కార్యక్రమం కూడా జరిగింది. మోసపురితమైన లావాదేవీలు జరిగినట్లు భావిస్తే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కీ కాల్ చేయాలి అదేవిధంగా ఖాతా ఉన్న బ్యాంక్ వారికీ వెంటనే తెలియజేయాలి అని ప్రజలకు చెప్పడంజరిగింది.



## హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి


### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- క్యాన్సర్ పట్ల ప్రజల్లో శాస్త్రీయ అవగాహన సంయుక్తంగా కల్పిద్దాం
- హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలి
- జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన హెచ్.పి.వి. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజారోగ్య దృష్ట్యా హెచ్.పి.వి. వ్యాక్సిన్ అత్యంత కీలకమని, ముఖ్యంగా 14 సంవత్సరాల వయస్సు గల బాలికల్లో సర్వేకల్ క్యాన్సర్ నివారించడానికి బాలికలకు ఆరోగ్య భద్రత కల్పించాల్సిన అవసరం వుందని, చికిత్స వ్యయ భారాన్ని, మరణాలను తగ్గించవచ్చని తెలిపారు.ఆంకాలజిస్ట్ సిద్ధార్థ ముఖర్జీ రచించిన 'ది ఎంపరర్ ఆఫ్ ఆల్ మలాడీస్: ఎ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ ' అనే పుస్తకం చదివితే క్యాన్సర్ చరిత్ర, దాని పురాతన మూలాలు, శాస్త్రీయ పురోగతి, (శస్త్రచికిత్స, కీమోథెరపీ)

మిగతా 2 లో...

## ముస్తఫానగర్ యూ.పి.హెచ్.సి. ని సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** పట్టణం లోని ముస్తఫానగర్ లోని యూ.పి.హెచ్.సి. ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది విధుల్ని, అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. డా. రమేష్ తో కలిసి ఏ.ఎన్.ఎం, ఆశ కార్యకర్తలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.ఏ.ఎన్.సి. కేసులు, డ్రగ్ స్టోర్ మానేజ్మెంట్ , లాబోరేటరీ సేవలు ,ఇమ్యూనైజేషన్ ఆక్టివిటీస్ ,ఎన్.సీ.డీ. స్క్రీనింగ్,ఔట్ పేషెంట్,ఇన్ పేషెంట్ రికార్డ్స్ , బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ను ప్రత్యేకంగా పరిశీలించారు. అన్ని విభాగాల రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యత, ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి సమగ్రంగా తెలుసుకుని, మరింత మెరుగ్గా పనిచేయడానికి అవసరమైన సూచనలు అందించారు.

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామారావు

- చింతకాని, కొణిజర్ల, వైరా, రఘునాథ పాలెం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక పంచాయతీ ఎన్నికలు మొదటి విడత పోలింగ్ సందర్భంగా గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు చింతకాని మండలంలోని పందిళ్లపల్లి, జగన్నాధపురం చింతకాని, కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి, వైరా మండలంలోని తాటిపూడి, రఘునాధపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీ చరణ్ సుధామా రావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు ప్రశాంతంగా ఖమ్మం



జిల్లాలో జరుగుతున్నాయని, ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. పోలింగ్ ముగిసిన

మిగతా 2 లో...

## పోలింగ్ సరళిని పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు ఖర్తడే కాళీచరణ్ సుధామారావు



(మొదటి పేజీ తరువాయి... )

తర్వాత కౌంటింగ్ ప్రక్రియ కూడా కట్టుదిట్టంగా నిర్వహణకు అని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో వార్డు సభ్యులు, సర్పంచ్ కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈ పర్యటనలో మండల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగుమాడు సర్పంచిగా ఎన్నికైన గంటా తిరుపతమ్మ



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి :** గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంటా తిరుపతమ్మ తమ సమీప అభ్యర్థి పై 209 పైచిలుకు ఓట్లతో సమీప బి ఆర్ఎస్ అభ్యర్థి పై ఘనవిజయం సాధించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంతటి ఘనవిజయాన్ని అందించిన ములుగుమాడు ప్రజానీకానికి కాంగ్రెస్ కార్యకర్తలకు అభిమానులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని గ్రామాభివృద్ధిలో నూతన వరవడులు సృష్టిస్తానని గ్రామపంచాయతీకి సంబంధించిన ప్రతి రూపాయి అభివృద్ధికి ఖర్చు పెడతానని ముఖ్యంగా గ్రామంలో విద్య వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంటా తిరుపతమ్మను సీనియర్ నాయకులు రేలచెర్ల శ్రీనివాసరావు జిల్లెపల్లి బాబురావు గంటా శ్రీనివాసరావు గంట వెంకటేశ్వరరావు శబరిష్ మణికంఠ గంట నాని పలువురు అభినందించారు.

## ఎర్రుపాలెం ప్రజలందరికీ రుణపడి ఉంటాను

♦ **ఎర్రుపాలెం నూతన సర్పంచ్ నంద్రు అశ్విని**



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఎర్రుపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అఖండ మెజారిటీతో ఎన్నికైన నన్ను అశ్విని ఎరుపాలెం ప్రజానీకానికి రుణపడి ఉంటాను అని గ్రామ అభివృద్ధి మునుపెన్నడు జరగని రీతిలో జరిగిస్తానని నా శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నన్నెంతగా ఆదరించి అభిమానించి సర్పంచిగా గెలిపించిన ప్రజానీకానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆమె పేర్కొన్నారు నా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని ఆమె అన్నారు . నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అశ్విని కి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్ చావా రామకృష్ణ పంది సాంబశివరావు దేవరకొండ ఏడుకొండలు నంద్రు జనార్దన్ రావు నన్ను వెంకటేశ్వర షేక్ శాభాషి తదితరులు అభినందించారు.

# హెచ్.పి.వి. వ్యాక్సిన్ పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

భవిష్యత్తు అవకాశాలను అర్థం చేసుకునే అవకాశం వుందని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా సర్వయికల్ క్యాన్సర్ బాలికలలో రాకుండా నివారించవచ్చని, అందుకోసమే ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడానికి లైన్ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా కలిసి పని చేయాలని అన్నారు. హెచ్.పి.వి. వ్యాక్సిన్ ద్వారా 14 సంవత్సరాల బాలికలకు క్యాన్సర్ లేని జీవితాన్ని అందించాలని, కొత్త వ్యాక్సిన్ వస్తున్నప్పుడు ప్రజల్లో భయాలు ఉంటాయని, వాటిని దూరం చేయాలని, అపోహలు వద్దని, త్వరలోనే కేంద్ర ప్రభుత్వం వ్యాక్సిన్ ను అన్ని జిల్లాలకు పంపిస్తుందని, ఈ లోపు జిల్లాలో ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు.



మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీ, ఐ.సి.డి.ఎస్. రెవెన్యూ, మెడికల్ డిపార్ట్మెంట్ ల సంయుక్త కార్యాచరణ మొదలవుతుందని, మీడియా ద్వారా, ఇన్ఫ్లుయెన్స్ పీపుల్ ద్వారా మంచి వాస్తవమైన సమాచారం చేరవేయాలని, రాష్ట్రంలోనే మన జిల్లాను ఆదర్శవంతంగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు మాట్లాడుతూ నేటి నుండి హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఓరియేంటేషన్ కార్యక్రమం మొదలయ్యిందని, క్రమంగా అందరికి ఓరియేంటేషన్ ఇస్తామని, చాలా సందర్భాల్లో శరీరం దీనిని దానికదే ఇమ్యూనిటీని ఏర్పాటు చేసుకుంటుందని, దీని నివారణకు వ్యాక్సిన్లు, పరిశుభ్రత ముఖ్యమని, నోరు, గొంతు, క్యాన్సర్ లను కూడా నివారించవచ్చని, టీకాలు వేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సి.ఈ.వో. దీక్షా రైనా, డిప్యూటీ. డి.ఎం.హెచ్.ఓ. డా. వేణు మాధవ రావు, ప్రభుత్వ జనరల్ హాస్పటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.ఎం.నరేందర్, గైనకాలజీ డిపార్ట్మెంట్ హెచ్.ఓ.డి.డా.కృపా ఉషశ్రీ, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఎం. ప్రదీప్ బాబు, డా. అరుణాదేవి, డా.ప్రతాప్ సంపత్ కుమార్, డబ్ల్యూ.హెచ్.ఓ. కన్సల్టెంట్ డా. మురారీ, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ, హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్, కమ్యూనిటీ మొబిలైజర్ రఘురామ్, పి.హెచ్.సి. డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెం స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

**ఎర్రుపాలెం, ప్రజా జ్యోతి:** గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించారు వీరులో ప్రముఖులు వెంకటాపురం సర్పంచ్ గా బొగ్గుల గోవర్ధన్ రెడ్డి తక్కెళ్ళపాడు ముక్కర కృష్ణారెడ్డి మీనవోలు సర్పంచ్ కోట కన్నమ్మ ఇనగాలి సర్పంచ్ గొల్లమందల అనసూర్య అయ్యవారిగూడెం సర్పంచిగా కాలసాని నాగరాజు విద్యానగర్ సర్పంచ్ కోట వజ్రమ్మ పెగళ్లపాడు సర్పంచ్ కాకర్లమూడి అనిల్ తదితరులు తమ సమీప అభ్యర్థులపై ఘన విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటారు






## మర్లపాడు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిమ్మిరాల సురేష్



**కల్లూరు డిసెంబర్ 11 ప్రజాజ్యోతి:** మర్ల పాడు గ్రామపంచాయతీ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో మర్ల పాడు గ్రామ ప ంచాయ తీ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేశానని, ప్రజల ఆశీస్సులు ఆదరణ అండదండలతోనే ప్రచారంలో ముందడుగు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిమ్మిరాల సురేష్ అన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని మర్ల పాడు గ్రామంలోని తన స్వగృహ నందు ప్రచార జోరును భారీ జన సంద్రం తో కొనసాగారు. కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తల అండదండలతో సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశీస్సులతో మర్ల పాడు సర్పంచి అభ్యర్థిగా ప్రజా ఆదరణతో పోటీలో నిలబడి గ్రామ ప్రజలకు సేవ చేసుకుంటూ ప్రజల కష్టాలు తెలిసినవాడను ప్రజలతో మమేకమై అభివృద్ధికి బాటలు వేసి ప్రజల మనోభావాలకు దగ్గరగా అభివృద్ధిని చేపడతానని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్లి ఎమ్మెల్యే చేస్తున్న సేవలు అభివృద్ధి పథకాలు కోట్ల రూపాయల అభివృద్ధితో మర్ల పాడు గ్రామపంచాయతీ అభివృద్ధి చేస్తానని, గ్రామపంచాయతీ ప్రజలు ఆదరణ, అభిమానం తోనే ప్రజా నాయకుడు ముందడుగు వేస్తూ ప్రచార జోరు కొనసాగుతుందని అన్నారు, తన ప్యానల్ అభ్యర్థులను అధిక మెజార్టీ తో ప్రజలు గెలిపిస్తారని ఈనెల 17 న జరిగే స్థానిక సంగ్రామంలో ప్రజలు ఆశీర్వదిస్తారని అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వైరా ఇంఛార్జి ఏసీపీ వసుంధర యాదవ్




**వైరా ప్రజాజ్యోతి డిసెంబర్ 11:** వైరా నియోజకవర్గ పరిధిలో మధిర, ఎర్రుపాలెం మండలాల గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని వైరా ఇంచార్జి ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా కొనసాగిందని తెలిపి, గడువులోగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన ఓటర్లను క్యూలైన్లో ఉంచి ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల అధికారులు కల్పించారన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అవసరమైన బందోబస్త్ తో పోలీస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.